


# కొడుకు

—చిరంజీవి

నల్లని చీరపై తెల్లని పువ్వుల డిజైన్ మాదిరిగా ఆకాశంలో చుక్కలు తళ తళ మంటున్నాయి. చందమామ చల్లని వెన్నెల్ని విరజిమ్ముతున్నాడు. ఆ వెన్నెల్లో తడుస్తూ, ఆ చల్లని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేవారు వయసుడిగిన వారైనా చలించకపోరు.

ఆ వెన్నెల క్రింద పెరట్లో ఇద్దరు దంపతులు ఇంకా మెలకువగానే ఉన్నారు. అయితే వారు మాట్లాడు కుంటున్నారు కళ్ళతో. ఆనందం ఎక్కువైనపుడు నిద్రపోతే ఆ అనుభూతి ఎక్కడ చేజార్చుకుంటామో అనికావచ్చు. వారి ముఖాల్లో కదలాడే తృప్తి, వారు కలకంటున్నది సాధించుకున్నామనే దానికి సంకేతం కావచ్చు.

"లక్ష్మీ, ఈ రోజు నాకెంత ఆనందంగా ఉందో చెప్పలేను, ఎన్నాళ్ళనుండో ఈ రోజు కోసం ఎదురు చూశాను. అది రానే వచ్చింది, నీకేమనిపించటం లేదా?"

భర్త పారవశ్యాన్ని గమనించిన ఆమె అంది:

"నాకు తృప్తిగానే ఉందండి, అయితే ఈ ఆనందంకోసం మీరు ఎంత కష్టపడ్డారో, ఎంత శ్రమించారో, ఏమి త్యాగం చేశారో, ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు, అవన్నీ గుర్తొచ్చిన ఆమె కళ్ళ నుండి బయటకు రావటానికి యత్నించే కన్నీటి తుషారాలు.

"ఏయ్, పిచ్చీ, ఈ సంతోష సమయంలో వాటికి స్థానం లేదు,"—లాలనగా అంటూ దగ్గరకు తీస్తున్నాడు. ఆ దగ్గరకు తీసుకోవటంలో కాంక్ష లేదు, ప్రేమ ఉంది, లాలిత్యముంది.

ఆమె తన్మయత్వంతో గువ్వలా ఒదిగి పోయింది. వారికి ఆ స్థితిలో గతమంతా కళ్ళముందు కదలాడింది.

★ ★ ★ ★ ★ ★

అది శోభనం గది.

క్రొత్తగా పెళ్ళయిన వాళ్ళకది స్వర్గం, ఆ స్వర్గ-ద్వారాలు తెరుచు కున్నాయి. మంచంపై పెళ్ళి కొడుకు ఘుస్తాబులో రాఘవ్ స్వర్గద్వారం వైపు దృష్టి సారించాడు.

పాల నురగలాంటి తెల్లని చీరలో

అపర రతీదేవిలా ఉన్న లక్ష్మి ద్వారం దగ్గర పాల గ్లాసుతో నిలబడి ఉంది తీర్చి దిద్దినట్లున్న అవయవాల పొందిక, పిపిమితే పాలు కారేటంత మృదువుగా ఉన్న చెక్కిళ్ళు, సన్నగా వణుకుతున్న గులాబి పెదవులు, విశాలమైన పాలభాగంలో ఉదయించే సూర్యుడిలా కుంకుమ బొట్టు

రాఘవ మెల్లగా కదిలాడు లక్ష్మి భుజంపై చెయ్యి వేసి మంచం దగ్గరకు నడిపించుకు వచ్చాడు

"లక్ష్మీ" ఆ పిలుపులో కోటి మన్మధ బాణాలు ఆర్తి, సన్నగా వణుకుతున్న పెదవులు చూస్తూ రాఘవ నిగ్రహించుకోలేక పోయాడు

ఒక ఝుంఝా మారుతంలా ప్రకృతి కన్యను తుఫాను చుట్టు ముట్టే వేళ ఎక్కడో పుట్టి, ఎక్కడి నుండో ప్రవహించే సెలయేరు సాగర గర్భంలో సంగమించే వేళ, వేద మంత్రాల్లో అపశృతిలా తలుపులు అలికిడయిన చప్పుడు

సుషుప్తావస్థలో ఉన్న రాఘవ, లక్ష్మి తేరుకొనటానికి నిముషం పైనే పట్టింది

రాఘవ విసురుగా తలుపు తీసాడు అతని తండ్రి, దీనంగా చూపులు క్రిందికి దించుకుని నిలబడి ఉన్నాడు

"ఒరే, రాఘవ, ఏ తండ్రీ, ఏ కొడుకుని పిలవకూడని సమయంలో నిన్ను పిలుస్తున్నాను ఏమనుకోకు, నిన్ను లేపకూడదనే అనుకొన్నాను కాని పరిస్థితి " తండ్రి చూపు మరల్చిన దిక్కుకు చూసి రాఘవ చలిజ్వరం వచ్చిన వాడిలా వణికి పోయాడు అక్కడ

ముందు గదిలోని చాపపై ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు రెండు అడుగుల స్థలంలో ఇరుక్కొని పడుకుని ఉన్నారు వారికి అది అలవాటు కాదు ఇద్దరు పడుకోవటానికి సరిపోయిన గదిలో ఆరుగురు నిద్రించేటపుడు కలిగే పరిస్థితి వారి ప్రక్కన రాఘవ తల్లి చలికి ముణగ తీసుకుని, వణుకుతూ దీనావస్థ లో ఉంది అక్కడే చోటు చాలక తండ్రి బహుశా నిద్రపోకుండా ఇప్పటి వరకు కూర్చుని ఉంటాడనుకునే సరికి రాఘవ మనసు ద్రవించి పోయింది

రాఘవ వాళ్ళు ఉంటున్నది రెండు గదుల అద్దె యిల్లు రాఘవ పెళ్ళి కానంత వరకు తల్లిదండ్రులు అయిదుగురు పిల్లలతో రెండు గదులలో సర్దుకునేవారు ఇప్పుడు క్రొత్త వ్యక్తి అందులో రాఘవతో ఏకాంతం కోరుకునే వ్యక్తి వచ్చింది కనుక ఒక గది వాళ్ళిద్దరికి వదలటం వలన వచ్చిన యిబ్బంది

రాఘవ ఒక్క అంగలో తల్లిని చేరుకుని ఆమెను చేతులపై వేసుకుని తన గదిలోనికి తీసుకుని వెళ్ళి మంచంపై పడుకోబెట్టాడు

తెల్లని మల్లెపూల మంచంపై శిదిలావస్థలో, చిక్కి శల్యమై నిద్రావస్థలో ఉన్న అత్తగారిని చూసి లక్ష్మి మనసు ఆర్ద్రమైంది

అప్పుడు తీసుకున్నారు రాఘవ, లక్ష్మిలు ఒక వజ్ర నిర్ణయం ఎప్పటికైనా ఒక సొంతయిల్లు నిర్మించుకోవాలి తమకు కలిగిన యిబ్బంది తన పిల్లలకు కలుగ కూడదు తమకు పుట్టిన వాళ్ళు కూడా తమ వలన వారి ఆనందం పాడయ్యే పరిస్థితి కలుగచేయరాదు అది తమ బాధ్యత

ఇక అప్పటి నుండి రాఘవ విశ్రమించలేదు చేతిలో ఉన్నది చిరుద్యోగమే అయినా అనుకూలవతి అయిన భార్య ఉన్నప్పుడు ఆ భర్తకు కలిగే విజయాలే రాఘవను కూడా వరించినయి

తమ్ముళ్ళకు చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చేసి, ఎవరిదారి వాళ్ళు చూసుకునే టప్పటికి తల్లి దండ్రులు కూడా కాలం చేసారు

స్వంత యిల్లు కట్టుకోవాలనే వారి సంకల్పం ఎంత దృఢమైనదంటే వారికున్న ఆర్థిక పరిస్థితికి తోడబుట్టిన వారిని ఒకదరికి తెచ్చి యిల్లు కట్టాలంటే ఒక కొడుకుతోనే సరిపెట్టుకోవాలనే నిర్ణయానికొచ్చారు

దేశంలో తొంభై శాతం సగటు మనుషుల్లానే ఆ యిరుకు గదుల్లోనే దాంపత్యం చేసి ఒక కొడుకును కూడా కన్నారు

## చిత్రం పోలిక చిత్రం!?

అమెరికా అధ్యక్షులుగా పని చేసిన అబ్రహాం లింకన్, జాన్. ఎఫ్. కెన్నడీ ఇద్దరూ కూడా నల్లజాతి ప్రజల సంక్షేమానికి పాటు పడ్డారు. కాగా– ఈ ఇద్దరి జీవితాలలో కొన్ని అరుదైన, చిత్రమైన పోలికలు కూడా ఉన్నాయి.

★ అబ్రహాం లింకన్ 1808వ సంవత్సరంలో జన్మించగా, కెన్నడీ 1908లో జన్మించారు.

★ లింకన్‌ను హత్య చేసిన బూత్ 1839లో జన్మించగా, కెన్నడీని హత్య చేసిన ఓస్వాల్డ్ 1939లో పుట్టాడు.


★ ఈ ఇద్దరు హంతకులు ఒకే గ్రామానికి చెందిన వారు కాగా, ఇద్దరూ కోర్టుకు తీసుకుని వచ్చేలోగానే మరణించారు.

★ థియేటర్‌లో అబ్రహాం లింకన్‌ను షూట్ చేసిన పిదప బూత్ కారు వైపు పరుగెత్తగా, కారుతో కెన్నడీని చంపిన ఓస్వాల్డ్ థియేటర్ వైపు పరుగు తీసాడు.

★ అబ్రహాం లింకన్ పర్సనల్ అసిస్టెంట్ పేరు కెన్నడీ కాగా, కెన్నడీ పి. ఏ. పేరు లింకన్!

–యస్. భూమారెడ్డి

# అగ్ని పుష్పం



నీ చీకటికి నువ్వు సిగ్గుపడు
నీ లేమికి నువ్వు సిగ్గుపడు
నీ అవమానానికి నువ్వు సిగ్గుపడు
నీ అజ్ఞానానికి నువ్వు సిగ్గుపడు
నీ భానిసత్వానికి నువ్వు సిగ్గుపడు
నీ అసహాయతకు నువ్వు సిగ్గుపడు

ఎర్రని నీ రుధిరం
కాంతిని, క్రాంతిని
కోల్పోయినందుకు సిగ్గుపడు!
సిగ్గుపడి నీలో నువ్వు ముడుచుకుపోవడమే విప్లవం!!
అప్పుడే. . సూర్యుడు ఎర్రగా మండుతాడు-
అప్పుడే నీకేక దిగంతాలను వణికిస్తుంది!
అప్పుడే నీ స్వేదం నుండి
అగ్నిపుష్పాలు ప్రభవిస్తాయి!!
అప్పుడే .విశ్వమంతా
కొత్తకాంతులు విచ్చుకుంటాయి!!!

-శ్రీమతి ఝాన్సీ కె.వి.కుమారి

# కొడుకు

అహోరాత్రులు కష్టపడి ఒక నాలుగు గదుల యిల్లు కట్టుకుని కొడుక్కు పెళ్ళి చేసి నిశ్చింత పడ్డారు రాఘవయ్య దంపతులు

ఆ రోజే ఒక్కగా నొక్క కొడుకు శోభనం

* * * * * * *

ఉరక లెత్తిన ఆవేశం – రోజా రంగు అరిపాదాలను చుంబించి ఘల్లు ఘల్లు మనే చిరుమువ్వల శబ్దాలను దాటి పైపైకి ప్రాకి సుదూర లోయలలోనికి జారి, ఇసుక తిన్నెలు దాటి, పచ్చిక మైదానాలలో విహరించి, హిమోన్నత పర్వత శ్రేణిని సృజించి, శంఖంలాంటి కంఠిని చుంబించి, పైకి జరిగి నాలుగు పెదవులు కలిసిన వేళ, కరిగి లీనమై ప్రకృతి స్తంభించిన . కొంత సేపటి తర్వాత–

"కిషోర్, ఈ వాతావరణం, ఈ పరిసరాలు నాకు నచ్చలేదు" గారాబంగా అంది రమ్య ముత్యపు చుక్కల్లా ఉన్న స్వేదాన్ని అద్దుకుంటూ

"వాట్ హేపెండ్, డార్లింగ్, ఏమిటి యిబ్బంది"? స్మైల్‌గా అన్నాడు కిషోర్

"ఇబ్బందా? మెయిన్‌గా ఈ యిరుకు గదుల యిల్లు, ఏ సౌకర్యాలు లేని యింత చిన్న యింటిలో ఉండాలంటే, ఐ కాంట్' బేరిట్' ఆమె కిషోర్ ప్రేమించి పెళ్ళాడిన ఒక సంపన్నుడి పుత్రికారత్నం

"ఏం చేద్దాం, డియర్ మనం ఈ యిల్లు వదిలిపోవాలంటే ముసలి వాళ్ళు బాధ పడతారు ఎంతయినా తల్లిదండ్రులు కదా, పూర్ సెంటిమెంట్ ఫెలోస్ " నిర్లక్ష్యంగా అన్నాడు కిషోర్; రాఘవ పుత్రరత్నం

నో, డార్లింగ్, ఏమైనా సరే ఈ నరకంలో నేనుండలేను ఉదయాన్నే నేను మా యింటికి వెళ్తున్నాను, నీవొస్తున్నావా? లేదా?" తరతరాల దనిక అహంభావం రమ్య కంఠంలో

ఈ విలువైన క్షణమే మగవారు శాశ్వతంగా భార్యకు బానిసయ్యే బలహీనక్షణం సోమరితనానికి, తేరగా వచ్చేడబ్బు– అది అందించే సుఖాలకు అలవాటు పడిన నేటి యువతరం ప్రతినిధి కిషోర్ తన తల్లి దండ్రులు ఎంత కష్టపడి, ఎన్ని సుఖాలు త్యాగం చేసి ఆ యిల్లు యిటుక యిటుక పేర్చి కట్టుకున్నారో గుర్తు లేక పోతే పోనీ, కొడుకుగా తన బాధ్యతలు కూడా మరచిన మనిషి–

"ఆల్‌రైట్ డార్లింగ్, మనం రేపే మీ యింటికి వెళ్దాం– అయితే ఉన్నఫళాన ఈ యింటి నుండి వెళ్ళి పోతే మా అమ్మా, నాన్న ఏమైనా అనుకుంటారు. సో, మనకు వ్యాపారానికి డబ్బు కావాలని చెప్పి యిల్లు అమ్మిద్దాం ." చెప్పుకు పోతున్నాడు కిషోర్, అత్తగారింట్లో ఏ సి. గదుల్ని తల్చుకుంటూ

"వెరీ నైస్, మరి ముసలి వాళ్ళు ఎక్కడ ఉంటారు? "

"ఆ వాళ్ళదేముంది, ఒక చిన్న గది ఉన్న అద్దెయిల్లైనా సరిపెట్టు కుంటారు"– తేలిగ్గా చెప్పాడు కిషోర్

మసక బారిన చందమామ యిప్పటి దాకా గమనించిన అన్ని విషయాలకు సిగ్గుపడి నట్టుగా రాఘవయ్య, లక్ష్మిల ముఖాలు చూడలేక తన ముఖం చాటేసాడు

ప్రశాంతంగా పెరటిలో నిద్రిస్తున్న రాఘవయ్య దంపతులకేం తెలుసు, తమకు జరగబోయే ద్రోహం తమ కొడుకు ఉజ్వల భవిష్యత్తును గురించి కలలు కంటున్నారు అమాయకంగా ●